మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

సోమవారం MONDAY 26.8.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 62 ‖ వెల (Price) రూ.6.50 | శ్రీకృష్ణ జన్మాష్టమి

సోమవారం, సూర్యోదయం: 6-01, సూర్యాస్తమయం: 6-34. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం వర్ష రుతువు శ్రావణ మాసం కృష్ణ పక్షం తిథి: అష్టమి రాత్రి 2-20 వరకు. నక్షత్రం: కృత్తిక పగలు 3-55 వరకు. వర్జ్యం: లేదు. రాహుకాలం: ఉదయం 7-36 నుంచి ఉదయం 9-09 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-42 నుంచి పగలు 1-32 వరకు. అమృతకాలం: పగలు 1-36 నుంచి పగలు 3-08 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




భగ్గుమన్న పశ్చిమాసియా

లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులతో ఉద్రిక్తత › 7

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

# మంత్రి కంపెనీ.. 'విదేశీ' ష్యూరిటీ


## పొంగులేటి సంస్థ రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు కరేబియన్ దీవుల్లోని బ్యాంకు గ్యారెంటీ



అమాత్యుడి మ్యాజిక్

- సంస్థకు 800 కోట్ల ఏపీ ఎస్పీడీసీఎల్ కాంట్రాక్టు
- దేశంలో శాఖే లేని ఎగ్జిమ్‌బ్యాంకు నుంచి 80 కోట్ల గ్యారెంటీలు సమర్పణ.. జూన్‌తో ముగిసిన గడువు
- ఈసారి దేశంలోని బ్యాంకుల నుంచే గ్యారెంటీలు సమర్పించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం షరతు
- విండీస్ బ్యాంకుతో పొత్తులో మతలబు ఏమిటో!

హైదరాబాద్, ఆగస్టు 25 (నమస్తే తెలంగాణ): మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి సంబంధించిన ఓ వివాదం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశమైంది. ఆయనకు చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ వెస్టిండీస్‌లోని ఎగ్జిమ్‌బ్యాంకు నుంచి ఏపీ ప్రభుత్వానికి గ్యారెంటీలు ఇచ్చినట్టు తెలిసి అనేక అనుమానాలకు బీజం వేసింది. ఈ కంపెనీ ఆంధ్రప్రదేశ్ స్టేట్ పవర్ డిస్ట్రిబ్యూషన్ (ఏపీఎస్పీడీసీఎల్) ప్రాజెక్టు డివిజన్‌కు సంబంధించి రూ. 800 కోట్ల విలువైన పనులను దక్కించుకుంది. ఇందులో భాగంగా నెల్లూరు జిల్లాతోపాటు పలు ప్రాంతాల్లో ఫీడర్లు, డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ పనులు చేయాల్సి ఉంది. ఈ పనులు చేపట్టేందుకు ఏపీఎస్పీడీసీఎల్‌కు రాఘవ కన్‌స్ట్రక్షన్స్ రూ. 80 కోట్ల బ్యాంకు గ్యారెంటీలు సమర్పించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో వెస్టిండీస్‌కు చెందిన ఎగ్జిమ్‌బ్యాంకు గ్యారెంటీలను సమర్పించింది. అనుమానించిన ఏపీ ప్రభుత్వం రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు లేఖ రాసింది. ఆ గ్యారెంటీలు ఈ ఏడాది జూన్ 30 నాటికే › 12వ పేజీలో



ఎగ్జిమ్ బ్యాంక్ ష్యూరిటీ గడువు ముగిసిందని.. ఈ సారి దేశీయ బ్యాంకుల గ్యారెంటీలను సమర్పించాలని పొంగులేటి సంస్థకు ఏపీ ప్రభుత్వం రాసిన లేఖ

# డైవర్షన్ హైడ్రామా

## ప్రజా సమస్యలను పక్కదారి పట్టించేందుకే కుట్రలు: హరీశ్



తెలంగాణభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న మాజీమంత్రి హరీశ్, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

- ప్రభుత్వ లక్ష్యం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే
- పార్టీ మారలేదనే పల్లాపై కక్ష సాధింపు
- ఆ కుటుంబంపై ఇప్పటికే ఆరు కేసులు
- పల్లా విద్యాసంస్థలు బఫర్‌జోన్‌లో ఒక్క అంగుళం ఉన్నా మేమే కూల్చేస్తం
- అనుమతులున్నా బుల్డోజింగ్ సరికాదు
- రాష్ట్రంలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలి
- రుణమాఫీపై సర్కారు కుంటిసాకులు
- మాఫీపై శ్వేతపత్రం విడుదల చేయాలి
- మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్


"పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డిపై అక్రమ మైనింగ్ కేసులు పెట్టి రూ.300 కోట్ల జరిమానా విధించారు. ఆయనను నానా ఇబ్బందులు పెట్టారు. చివరికి ఆయన కాంగ్రెస్ కండువా కప్పుకోగానే మైనింగ్ కేసు అటకెక్కింది. రాజకీయ కక్షలకు విద్యాసంస్థలు, దవాఖానలను వాడుకోవద్దు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మల్లారెడ్డి, మర్రి రాజశేఖర్‌రెడ్డిని కాంగ్రెస్ నాయకులు లక్ష్యంగా చేసుకున్నారు. పార్టీ మారనందుకే పల్లాపై పగబట్టారు. ఆయన భార్య, పిల్లలపైనా కేసులు పెట్టారు. హైడ్రాకు మేం వ్యతిరేకం కాదు. ఆ పేరుతో జరుగుతున్న కక్ష సాధింపులకు వ్యతిరేకం."

\- మాజీ మంత్రి హరీశ్

### కాంగ్రెస్ అప్పు 65 వేల కోట్లు

- ప్రతి నెలా రూ.8,125 కోట్ల అప్పు చేస్తున్న రేవంత్ సర్కార్
- ఆ లెక్కన వచ్చే ఐదేండ్లలో 4.87 లక్షల కోట్ల అప్పు చేస్తది
- అప్పులపై రాష్ట్ర ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలి
- బహిరంగ చర్చకు రెడీ: హరీశ్

హైదరాబాద్, ఆగస్టు 25 (నమస్తే తెలంగాణ): రుణమాఫీ కోసం లక్షలమంది రైతులు ధర్నాలు, ఆందోళనలు చేస్తుంటే ప్రభుత్వం మాత్రం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నదని సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. హైడ్రా పేరుతో హైడ్రామా నడుపుతూ కక్షసాధింపులకు పాల్పడుతున్నదని మండిపడ్డారు. ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, పాడి కౌశిక్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిలతో కలిసి ఆదివారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను లక్ష్యంగా చేసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైడ్రాకు తాము వ్యతిరేకం కాదని, అయితే ఆ పేరుతో జరుగుతున్న కక్ష సాధింపులకు తాము వ్యతిరేకమని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరలేదనే › 2వ పేజీలో




- సలకం చెరువులో ఒవైసీ కాలేజీ


బండ్లగూడ మండలం సలకం చెరువును ఆక్రమించి ఒవైసీ బ్రదర్స్ నిర్మించిన ఫాతిమా విద్యాసంస్థలే హైడ్రా తదుపరి లక్ష్యమని జోరుగా ప్రచారం జరుగుతున్నది. చెరువులో ఆక్రమణలు స్పష్టంగా కనిపిస్తున్నా ఎందుకు కూల్చడం లేదంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. గూగుల్ మ్యాప్ చిత్రాలతో సోషల్‌మీడియాలో పెట్టిన పోస్టులు వైరల్‌గా మారాయి.

# హైడ్రా చట్టబద్ధమేనా?

## రాజ్యాంగ సంస్థల అధికారాల పరిధిలోకి చొరబాటు!

- ఓఆర్‌ఆర్ వరకు పరిధి విస్తరణ చెల్లుతదా?
- ఈవీడీఎం అధికారాలను ఇంకా రద్దు చేయకుండానే హైడ్రాను రుద్దిన సర్కార్
- చట్టం లేకుండానే హైడ్రాకు హక్కులెట్ల?
- ఓఆర్‌ఆర్ వరకు టీసీయూఆర్ పరిధి నిర్ధారణలో చట్టపరమైన సమస్యలెన్నో
- హైడ్రా రాజ్యాంగ ఉల్లంఘనే: నిపుణులు

ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్లలోని అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై దూకుడుగా వ్యవహరిస్తున్న హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) చట్టబద్ధతపై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్(టీసీయూఆర్) పరిధికి సంబంధించి ప్రభుత్వం చట్టం చేయలేదని న్యాయ నిపుణులు చెప్తున్నారు.



హైదరాబాద్, ఆగస్టు 25(నమస్తే తెలంగాణ): రాజ్యాంగబద్ధంగా ఏర్పాటైన స్థానిక సంస్థల అధికారాల్లోకి హైడ్రా చట్ట విరుద్ధంగా ప్రవేశించిందని, ఇది రాజ్యాంగ ఉల్లంఘనే అవుతుందని నిపుణులు పేర్కొంటున్నారు. జీవో-99 ప్రకారం టీసీయూఆర్ పరిధిని హైడ్రాకు అప్పగించారు. జీహెచ్‌ఎంసీ పరిధిలోని ప్రాంతాలతోపాటు ఔటర్ రింగురోడ్డు లోపలి ప్రాంతాలు టీసీయూఆర్ పరిధిలో ఉన్నట్టు పేర్కొన్నారు. అయితే, టీసీయూఆర్ › 2వ పేజీలో

# రాష్ట్ర బీజేపీలో అంతర్యుద్ధం?

- హైడ్రా కూల్చివేతలపై ఎంపీల తలోమాట
- ఈటల, రఘునందన్ విరుద్ధ వ్యాఖ్యలు
- ఆధిపత్యం కోసం నాయకుల ఆరాటమా?



హైదరాబాద్, ఆగస్టు 25 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్‌లో హైడ్రా చేపడుతున్న కూల్చివేతలు బీజేపీలో అంతర్యుద్ధానికి కారణమయ్యాయి. సఖ్యతగా ఉండే ఇద్దరు ఎంపీల మధ్య ఇది విభేదాలకు కారణమైంది. ప్రముఖ సినీ నటుడు అక్కినేని నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్ సహా కూల్చివేతలపై వారు పరస్పర విరుద్ధంగా చేస్తున్న వ్యాఖ్యలు బీజేపీలోని అంతర్యుద్ధాన్ని కండ్లకు కడుతున్నాయి. కేంద్రమంత్రివర్గంలో ప్రాతినిధ్యం వహిస్తున్న కిషన్‌రెడ్డి, బండి సంజయ్ మధ్య ఇప్పటికే విభేదాలు పొడసూపగా, ఇప్పుడు ఎంపీలు ఈటల రాజేందర్, రఘునందన్‌రావు ఆ జాబితాలో చేరారు. వీరిద్దరి మధ్య సఖ్యత ఉన్నట్టు బయటకు కనిపిస్తున్నప్పటికీ వారి వైఖరి మాత్రం › 2వ పేజీలో

# గీతానుసారమే కూల్చివేతలు: సీఎం



- ప్రభుత్వ భాగస్వాములకు ఫాంహౌస్‌లు ఉన్నయ్
- నాపై ఎన్నో ఒత్తిళ్లు.. అయినా వారినీ వదిలిపెట్ట
- తప్పిదాలెన్నో చేస్తుంటం.. వాటిని సరిదిద్దుకోవాలె
- హెరిటేజ్ టవర్ శంకుస్థాపనలో సీఎం రేవంత్
- అదే వేదికపై బఫర్‌జోన్‌లో ఫాంహౌస్‌ఉన్న 'పట్నం' › 2

# జీహెచ్‌ఎంసీ కార్యాలయాన్నీ కూల్చేస్తరా?



- ఎఫ్‌టీఎల్‌లో ఉన్న నెక్లెస్‌రోడ్ సంగతేంది?
- గోల్కొండ చెరువులో గోల్ఫ్‌క్లబ్ ఎట్లొచ్చింది?
- హైడ్రాకు ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ప్రశ్నలు › 2



› 7

అమెరికాలో కాల్పులు..

## ప్రముఖ తెలుగు వైద్యుడు మృతి

- దవాఖానలు నిర్మించి ఎందరికో ఉపాధి కల్పించిన రమేశ్‌బాబు
- అమెరికాలో ఓ వీధికి ఆయన పేరు






# కాంగ్రెస్ మెడకు వాల్మీకి ఉచ్చు

## స్కాంలో తెలంగాణ కాంగ్రెస్ నేతలెవరు?.. వాళ్లను రక్షిస్తున్నదెవరు?



వాల్మీకి స్కాంలో సిట్, సీఐడీ, ఈడీ హైదరాబాద్‌లో దాడులు నిర్వహించినా.. ఆ సమాచారం మీడియాలో రాకుండా అడ్డుకున్నదెవరు? రేవంత్ రెడ్డి సహా కీలక కాంగ్రెస్ నేతలు కొంతమంది మీడియాను మేనేజ్ చేసినా.. మరో నాలుగైదు రోజుల్లో అన్ని విషయాలు బయటకొస్తాయి. - కేటీఆర్

- హైదరాబాద్‌లోని 9 బ్యాంకు ఖాతాలకు కర్ణాటక నుంచి 45 కోట్ల నగదు బదిలీ
- నిందితులెవరు?.. ఆ ఖాతాలు ఎవరివి?
- వీ6 బిజినెస్ సంస్థ యజమాని ఎవరు?
- లోక్‌సభ ఎన్నికల్లో ఆ డబ్బులే వాడారా?
- రాహుల్‌గాంధీ స్పందించాలి: కేటీఆర్

హైదరాబాద్, ఆగస్టు 25 (నమస్తే తెలంగాణ): కర్ణాటకలో వాల్మీకి స్కాం తీగలాగితే డొంకంతా తెలంగాణ కాంగ్రెస్ నేతల వైపు కదులుతున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఆ కుంభకోణంలో తెలంగాణకు చెందిన కీలక కాంగ్రెస్ నేతల హస్తం ఉన్నట్టు ఆధారాలు ఉన్నా ఎందుకు చర్యలు తీసుకోవటం లేదని ప్రశ్నించారు.ఆ స్కాంలో భారీగా అవినీతి జరిగిందని ఆ రాష్ట్ర సీఎం సిద్ధరామయ్యే అసెంబ్లీలో అంగీకరించటంతో.. అందులో ఉన్న అందరి పేర్లు బయటకు రావాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. పార్లమెంట్ ఎన్నిలకు ముందు దాదాపు రూ.180 కోట్ల ప్రభుత్వ › 3వ పేజీలో



### ఖర్గే ట్రస్టుకు భూసంతర్పణ

- కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడి సంస్థకు అక్రమ లబ్ధి
- బెంగళూరు హైటెక్ డిఫెన్స్ ఏరోస్పేస్ పార్కులో 5 ఎకరాలు కట్టబెట్టిన కర్ణాటక ప్రభుత్వం
- వాళ్లు ఏమైనా ఏరోస్పేస్ ఆంత్రప్రెన్యూర్లా?
- సిద్ధరామయ్య సర్కార్‌పై విపక్షాల ఆరోపణలు

బెంగళూరు, ఆగస్టు 25: ముడా, వాల్మీకి కార్పొరేషన్ స్కామ్‌లు ఇప్పటికే కర్ణాటక కాంగ్రెస్ సర్కార్‌ను కుదిపేస్తుండగా.. మరో సంచలన వ్యవహారం తాజాగా బయటకు వచ్చింది. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కుటుంబానికి చెందిన 'సిద్ధార్థ విహార ట్రస్టు'కు రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా భూమి › 7వ పేజీలో

- బీసీగణన కోసం ఠాణాలోనూ దీక్ష



బీసీ కుల గణనను డిమాండ్ చేస్తూ దీక్ష చేపట్టిన జక్కని సంజయ్‌కుమార్‌ను పోలీసులు అరెస్టు చేయడంతో.. అఫ్జల్‌గంజ్ ఠాణాలో ఆయన దీక్షకు సంఘీభావం తెలుపుతున్న బీఆర్ఎస్ నేతలు శ్రీనివాస్ గౌడ్, పల్లె రవికుమార్ తదితరులు

# కొనసాగింపా? కొత్తదా?

బీసీ కమిషన్ పొడిగింపుపై సందిగ్ధత

- 31తో ముగియనున్న కాలపరిమితి
- రిజర్వేషన్లపై ఇప్పటికీ పూర్తికాని నివేదిక
- కొత్త కమిషన్ ఏర్పడితే మరింత జాప్యం

హైదరాబాద్, ఆగస్టు 25 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర బీసీ కమిషన్ గడువును పొడిగిస్తారా? లేక కొత్త కమిషన్‌ను ఏర్పాటు చేస్తారా? అన్నదానిపై బీసీ సంఘాల్లో జోరుగా చర్చ కొనసాగుతున్నది. కొత్త కమిషన్ ఏర్పాటు కంటే పాత కమిషన్ గడువు పొడిగింపుతోనే ఎక్కువ ప్రయోజనముంటుందని, స్థానిక సంస్థల ఎన్నికలను త్వరగా నిర్వహించుకునేందుకు మార్గం సుగమం అవుతుందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొత్త కమిషన్ ఏర్పాటు వల్ల ఎన్నికలు › 10వ పేజీలో